
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
జనగామ
బుధవారం 26 జూన్ 2024

అందరూ.. ఇన్‌చార్జ్‌లే!



సర్కారు విద్యాసంస్థల్లో చేరికలను పెంచడంతో పాటు మెరుగైన విద్యాబోధన, వసతుల కల్పన లాంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని, కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధనకు చర్యలు చేపడుతున్నామని పాలకులు చెబుతున్న మాటలు.. మాటలుగానే మిగులుతున్నాయి. ప్రభుత్వ బడుల్లో విద్యాప్రమాణాలను నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారుల నియామకం విషయంలో చేస్తున్న నిర్లక్ష్యం కారణంగా లక్ష్యం నీరుగారిపోతోంది. మండలాల వారీగా ఉండాల్సిన పూర్తిస్థాయి విద్యాశాఖ అధికారుల స్థానంలో గెజిటెడ్ హెచ్ఎంలకే ఆ బాధ్యతలు అప్పగిస్తుండటం.. అది కూడా ఒక్కొక్కరికి మూడు నుంచి ఆరు మండలాల పర్యవేక్షణ బాధ్యతలు ఇస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఓ వైపు అసలు బాధ్యతలు.. మరోవైపు అదనపు బాధ్యతలతో వారు పర్యవేక్షణలో అవస్థలు పడుతున్నారని, ఫలితంగా సర్కారు విద్యావ్యవస్థ కుంటుపడుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

- ఉమ్మడి వరంగల్ జిల్లాలో 21 మందికి 78మండలాల బాధ్యతలు
- ఎంఈవోలుగా అదనపు బాధ్యతల్లో ప్రధానోపాధ్యాయులు
- బదిలీపై ఇతర జిల్లాలకు వెళ్లినా.. వారే కొనసాగుతున్న దుస్థితి
- పని ఒత్తిడితో కొరవడిన పర్యవేక్షణ
- కుంటుపడుతున్న విద్యావ్యవస్థ



మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జూన్ 25 : కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా సర్కారు బడుల్లో విద్యాప్రమాణాలను పెంచుతున్నామని, సర్కారు విద్యావ్యవస్థను పటిష్ఠం చేసేందుకు విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నామని పాలకులు చెబుతున్నా.. క్షేత్రస్థాయి పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. విద్యాశాఖలో నూతన నియామకాలు లేక పర్యవేక్షణ కొరవడుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా రెగ్యులర్ మండల విద్యాశాఖాధికారులు (ఎంఈవో)లు లేకపోవడంతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులే ఇన్‌చార్జ్ ఎంఈవోలుగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దీంతో ఒకవైపు పనిఒత్తిడి, మరోవైపు పాఠశాలల్లో అదనపు బాధ్యతలతో వారు విధుల నిర్వహణలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 78 మండలాలుండగా ఒక్క రెగ్యులర్ ఎంఈవో కూడా లేరంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇక మొత్తంగా 21మంది హెచ్ఎంలు ఆయా మండలాలకు ఇన్‌చార్జ్ ఎంఈవోలుగా కొనసాగడం గమనార్హం.

జిల్లాల వారీగా ఇలా..

ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విధులు నిర్వహించే గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు ఇన్‌చార్జ్ ఎంఈవోలుగా అదనపు బాధ్యతలు అప్పజెప్పడంతో వివిధ ఫైళ్లపై సంతకాలు పెట్టడానికి కూడా సమయం సరిపోవడం లేదని వాపోతున్నారు. మహబూబాబాద్ జిల్లాలో 18 మండలాలకు ముగ్గురు, వరంగల్ జిల్లాలో 13 మండలాలకు నలుగురు, హన్మకొండ జిల్లాలో 14 మండలాలకు నలుగురు, జనగామ జిల్లాలో 12 మండలాలకు ఇద్దరు, జయశంకర్‌భూపాలపల్లిలో 12 మండలాలకు ఇద్దరు, ములుగు జిల్లాలో 9 మండలాలకు ఆరుగురు ఇలా 78 మండలాలకు 21 మంది ఇన్‌చార్జ్ ఎంఈవోలుగా విధులు నిర్వహిస్తున్నారు.

పేరుకే బదిలీ.. విధులు యథాతథం

ఎంఈవోల బదిలీలు కూడ ఒక ప్రహసనంగానే మారుతోంది. పేరుకే బదిలీ.. అవుతున్నా.. విధులు మాత్రం యథావిధిగా అవే మండలాల్లో కొనసాగుతున్నాయి. గతేడాది సెప్టెంబరు నెలలో జరిగిన బదిలీల్లో మహబూబాబాద్ జిల్లా నుంచి ముగ్గురు, జనగామ జిల్లాలో ఇద్దరితో పాటు మిగతా జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న కొంత మంది ఎంఈవోలను ఇతర జిల్లాలకు బదిలీచేశారు. అయినప్పటికి వారు పాత జిల్లాల్లోనే మండల విద్యాధికారులుగా విధులు నిర్వహిస్తుండటం విశేషం. అంతేకాకుండా జిల్లాల పునర్విభజన తర్వాత ఏర్పడిన మండలాలకు పాత మండలాల నుంచే ఎంఈవోలు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. సర్వశిక్షా అభియాన్ ద్వారా అమలవుతున్న కార్యక్రమాల పర్యవేక్షణ, స్కూల్ కాంప్లెక్స్ నిర్వహణ ఎంఈవోల ప్రధాన విధులు. పాఠశాలల్లో హెచ్ఎంగా విధులు నిర్వహిస్తూనే ఇతర మండలాలకు విద్యాధికారిగా పర్యవేక్షణ చేస్తున్నారు. దీంతో విరామం లేకుండా పనిచేయడంతో ఒత్తిడికి లోనవుతున్నారు. పనిచేస్తున్న ఒక మండలానికి వారానికి ఒక రోజు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొందని, మండలంలో జరిగే ప్రత్యేక సమావేశాలకు మాత్రమే హాజరుకావాల్సి వస్తుందని పలువురు వాపోతున్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణ, ఉపాధ్యాయుల అవసరాల రీత్యా అందుబాటులో ఉండకపోవడం, బియ్యాన్ని గోదాముల నుంచి పాఠశాలలకు తరలించేందుకు తీవ్ర ఒత్తిడికి లోనుకావాల్సి వస్తోందని ఆందోళన చెందుతున్నారు.

మండలానికో రెగ్యులర్ ఎంఈవోను నియమించాలి..



ఇస్లావత్ లచ్చిరాం, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, మహబూబాబాద్.

ప్రతీ మండలానికి ఒక రెగ్యులర్ మండల విద్యాధికారిని నియమించాలి. రెగ్యులర్ ఎంఈవోలు లేకపోవడంతో పూర్తిస్థాయిలో పాఠశాలల సందర్శన చేయలేకపోతున్నారు. పాఠశాలల పర్యవేక్షణతో పాటు నిర్ణీత సమయంలో ఉపాధ్యాయుల సమస్యలు కూడా పరిష్కరించడంలో కాలయాపన జరుగుతోంది. ఒక్కో ఎంఈవోకు రెండు నుంచి 8 మండలాల బాధ్యతలు చేపట్టడం ద్వారా పనిఒత్తిడికి లోనవుతూ మానసిక ఆందోళనకు గురవుతున్నారు.

పర్యవేక్షణ కొరవడుతోంది..



శనిగారపు దేవేంద్ర, అమ్మఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, మహబూబాబాద్.

జిల్లాలో రెగ్యులర్ ఎంఈవోలు లేకపోవడంతో పాఠశాలల పర్యవేక్షణ కొరవడుతోంది. మండలానికి ఒక విద్యాధికారిని నియమించడం వలన విద్యావ్యవస్థ మెరుగుపడుతుంది. విద్యాశాఖ సీఎం రేవంత్‌రెడ్డి పరిధిలో ఉన్నందున ఎంఈవోల నియామకంపై నిర్ణయం తీసుకొని విద్యారంగ పటిష్ఠానికి చర్యలు చేపట్టాలి.

పార్లమెంట్‌లో ఎంపీల ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న వరంగల్, మహబూబాబాద్ లోకసభ సభ్యులు డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాంనాయక్

హనుమకొండ సిటీ / మహబూబాబాద్ (ఆంధ్రజ్యోతి), జూన్ 25 : వరంగల్, మహబూబాబాద్ ఎంపీలుగా ఇటీవల ఎన్నికైన డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాం నాయక్ మంగళవారం పార్లమెంట్ భవన్‌లో ప్రమాణస్వీకారం చేశారు. తొలి రోజైన సోమవారం రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ప్రమాణం చేయ గా.. రెండోరోజైన మంగళవారం మిగిలిన 15 మంది ఎంపీలు ప్రమాణస్వీకారం చేశారు. వారిలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, పోరిక బలరాంనాయక్ ఉండ గా వారితో లోకసభ ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయించారు. అయితే వీరిద్దరూ తెలుగులోనే ప్రమాణస్వీకారం చేశారు. రాజ్యాం గ పుస్తకాన్ని చేతిలో పట్టుకున్న కడియం కావ్య... 'డాక్టర్ కడియం కావ్య అనే నేను' అంటూ ప్రారంభించి 'జై భీమ్.. జై భద్రకాళి.. సేవ్ కానిస్టిట్యూషన్' అంటూ ప్రమాణాన్ని ముగించారు. ఆ తర్వాత ఆ పుస్తకాన్ని ప్రదర్శిస్తూ తన సీటు వద్దకు వెళ్లారు. ఈ క్రమంలో ఆమె కాంగ్రెస్ అగ్రనేత ఎంపీ రాహుల్ గాంధీ, ఇతర పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. ఇక ఎంపీ బలరాంనాయక్ 'జై దుర్గాభవానీ.. జై తెలంగాణ' అంటూ ప్రమాణస్వీకారాన్ని ముగించారు.

కలెక్టర్ సారు.. నాటు వేశారు..

కూలీలతో కలిసి పొలం పనుల్లో పాల్గొన్న రిజ్వాన్‌బాషా

వరి సాగుపై రైతులతో మాటామంతి





రైతులతో కలిసి నాటు వేస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ రూరల్, జూన్ 25: కలెక్టర్ సారు.. పొలంలోకి దిగారు.. మహిళా కూలీలతో కలిసి నాటు వేశారు. మంగళవారం ఉదయం జనగామ మండలం గానుగుపహాడ్ రైతువేదికలో రైతులతో కలిసి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన ఆయన ఆ కార్యక్రమం ముగిసిన తర్వాత తిరుగు ప్రయాణంలో జనగామ మండలం వడ్లకొండ వద్ద మారబోయిన బుచ్చిరాములు పొలంలో నాట్లు వేస్తున్న కూలీలను చూశారు. వెంటనే తానుప్రయాణిస్తున్న కారును ఆపి కూలీల వద్దకు వెళ్లి ముచ్చటించారు. అనంతరం తానూ నాటు వేస్తానంటూ పొలంలోకి దిగారు. ఏ విధంగా నాటు వేయాలో మహిళా కూలీలు చూపించగా ఆయన కూడా ఆసక్తిగా నాటు వేశారు. మహిళా కూలీలను పలు విషయాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ జిల్లాలో ఇప్పుడిప్పుడే వరి నారు పోస్తున్నారని, కానీ ముందస్తుగా నాట్లు వేయడానికి కారణం ఏంటని రైతులను అడిగారు. దీంతో రైతులు, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్ స్పందిస్తూ 'దీనిని ఎరగాలు నాట్లు అంటారు. జనగామ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో మూడో పంటగా వేస్తారు' అని వివరించారు. అనంతరం ఎకరం వరిసాగుకయ్యే ఖర్చు, ఏ రకాలు వేస్తారు లాంటి అంశాల గురించి కూడా తెలుసుకున్నారు.

వేంకన్న ఆలయంలో శ్రవణ నక్షత్రహోమం

సువర్ణ పుష్పార్చన, ఫల, పుష్పాభిషేక కల్యాణం



ఉత్సవమూర్తులకు పూజలు చేస్తున్న భక్తులు

చిలుపూర్, జూన్ 25 : శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని చిలుపూర్ గుట్ట బుగులు వెంకన్న దేవాలయంలో ఘనంగా హోమపూజ నిర్వహించారు. మంగళవారం ఆలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో భాగంగా స్వామివారి పాదాలను రూ.40 లక్షల విలువ గల సువర్ణ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడంతో పాటు, ఫల పుష్పాలతో (అరటి, వివిధ రకాల పుష్పాలు) అభిషేకించారు. కార్యక్రమానికి భక్తులు పెద్దసంఖ్యలో హాజరు కాగా, ప్రధాన అర్చకుడు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, పూజారులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేదమంత్రాల మధ్య స్వామివారి కల్యాణం జరిపించి వారికి శేష వస్త్రాలతో పాటు, తీర్థప్రసాదాలను ఉచితంగా అందజేశారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులకు వరంగల్ సిటీ పోలీస్ కమిషనర్ (సీపీ) అంబర్ కిషోర్ ఝా కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో లక్ష్మీప్రసన్న, ఆలయ అభివృద్ధి శాశ్వత దాతలు పొట్లపల్లి శ్రీధర్‌రావు - కిరణ్మ యి, ఫల, పుష్పాల దాత మాలోతు రాజు - స్రవంతి, మామిడాల యాదవ రెడ్డి, సంగోజు మోహనాచారి - శంకరలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ ఆడెపు రమే ష్, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న, విశాల్, గాదె రాజశేఖర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

జనగామ రూరల్, జూన్ 25: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్ని జిల్లాల వ్యవసాయశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా మండలంలోని గానుగుపహాడ్ గ్రామంలోని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి తుమ్మల మాట్లాడుతూ అధికారులు రైతుల నుంచి అభిప్రాయలను సేకరించి, వారి సమస్యలను రాత పూర్వకంగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని, వర్షకాల పంటల గురించి తగిన సూచనలు చేశారు. పది ఎకరాల వరకు భూమి ఉన్న రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని జనగామ మండలం గానుగుపహాడ్‌కు చెందిన రైతు కాకర్ల శ్రీనివాస్ మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో డీఏవో వినోద్ కుమార్, ఏఈవోలు, ఏవోలు తదితరులు పాల్గొన్నారు.

పూజలు అని చెప్పి.. రూ.లక్షలు కాజేశారు

అమాయక మహిళ వద్ద భారీ మొత్తంలో కొట్టేసిన కేటుగాళ్లు

చాకచక్యంగా కేసును చేదించిన పోలీసులు

వివరాలు వెల్లడించిన జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్



పాలకుర్తిలో నిందితుల అరెస్టు చూపుతున్న డీసీపీ రాజమహేంద్రనాయక్

పాలకుర్తి, జూన్ 25 : గుప్తనిధుల ఇంట్లో ఉంటే కుటుంబ సభ్యులు చనిపోతారని భయభ్రాంతులకు గురిచేసి పూజల ద్వారా ఆ విపత్తును తొలగించవచ్చని నమ్మించి అమాయకురాలి వద్ద రూ. లక్షలు కాజేసిన ఘటన పాలకుర్తి సర్కిల్ పరిధిలోని కొడకండ్లలో జరిగింది. పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్యతో కలిసి జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ వివరాలు వెల్లడించారు. కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ ఆరు బయట ఉండగా సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలలం చీరమంచ గ్రామానికి చెందిన కడమంచి రజనీకాంత్, ఆమె దగ్గరికి వచ్చి ఇంట్లో సమస్యలు ఏమైనా చెప్తే పరిష్కారం చూపుతానని తెలిపాడు. ఈ ఇంట్లో నలుగురు చనిపోయారు. కారణం ఏమిటో అంతు చిక్కడం లేదని మహిళ సదరు వ్యక్తికి చెప్పగా ఆ వ్యక్తి ఇంటికి వెళ్లి ఇంట్లో గుప్తనిధులు ఉన్నాయని తెలిపాడు. దాని వల్లే కటుంబ సభ్యులు చనిపోయారని స్పష్టం చేశారు. దాని నివారణకు కోసం పూజలు చేయకుంటే ఘటనలు పునరావృతం అవుతాయని మహిళను భయభ్రాంతులకు గురిచేస్తాడు. భయానికి గురైన మహిళ పరిష్కార మార్గం చూపండి అంటూ నకిలీ పూజారిని కోరగా అంజనం వేసి చూడాలని సలహానిస్తాడు. యాదగిరిగుట్టలోని ఓ దుకాణంలో రూ. 1.75 లక్షలు చెల్లించి పౌడర్ తీసుకు రావాలని బాధితురాలికి తెలపగా అక్కడికి వెళ్లి పౌడర్ కొనుగోలు చేసి నకిలీ స్వాములు రజనీకాంత్, మోటం సురేష్‌లకు అందించింది. అంజనం వేసినట్లు నటించిన స్వాములు ఇంట్లో గుప్తనిధులు ఉన్నాయని తెలిపారు. గుప్తనిధుల ద్వారా కుటుంబ సభ్యులకు ఎలాంటి అపాయం కలుగకుండా ఉండాలంటే మరో పూజ చేయాలని దానిపై వేములవాడలోని ఓ పూజా స్టోర్లో రూ. 9.20లక్షలు చెల్లించి పూజా సామగ్రిని తీసుకురావాలని మరోసారి బాధితురాలికి తెలపగా వారి మాట ప్రకారం ఆ మొత్తం చెల్లించి సామగ్రి తీసుకువస్తుంది. ఆ సామగ్రిని స్వాములు సురేష్, నర్సింహలకు అందించారు. పూజ చేసినట్లు నటించి మరో 15 రోజులు పూజా చేయాలంటే రూ. 14 లక్షలు ఖర్చు అవుతుందని నమ్మిస్తారు. బాధితురాలు కుటుంబ సభ్యులతో కలిసి వేములవాడకు వెళ్లి పూజా సామగ్రి నిమిత్తం రూ. 7 లక్షలు చెల్లిస్తారు. మిగిలిన రూ.7 లక్షలు కడితేని పూజ చేస్తామని నకిలీ స్వాములు బెట్టు చేయడంతో ముందు పూజ చేయండి మిగతా మొత్తం కూడా ఇస్తాను అని ప్రాధేయపడు తుంది. నకిలీ స్వాముల వ్యవహారంపై అనుమానం వచ్చి న బాధితురాలు పోలీసులకు సమాచారం అందిస్తుంది. నకిలీ స్వాముల కొడకండ్లలోని బాధితురాలు ఇంట్లో పూజలు చేస్తున్న సమయంలో పక్కా ప్రణాళికతో నకిలీ స్వాములను అదుపులోకి తీసుకున్నా రు. వేములవాడ మండలం చీరమంచ గ్రామానికి చెం దిన నిందితుడు తీసుకెళ్లి బాధితురాలి నుంచి తీసుకున్న రూ. 15.47 లక్షలు రికవరీ చేశారు. 540 వెండి రేకులు, బంగారు రేకులతో పాటు రెండు కార్లు, సెల్ ఫోన్లు పూ జకు ఉపయోగించిన సామగ్రిని స్వాధీనం చేసుకున్నా మని డీసీపీ వెల్లడించారు. నరిసింహ, వినుకొండ సం పత్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలి పారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారన్నారు. నిందుతు లు ఇదే తరహా మోసాలను గతంలో వరంగల్, ఆదిలా బాద్, నిజామాబాద్, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో పాల్పడారని వారిపై కేసులు కూడా ఉన్నాయని అన్నారు. కేసు చేదించిన పోలీసులకు ఆయన క్యాష్ రివార్డులు అందజేశారు.



స్వాధీనం చేసుకున్న నగదు, ఇతర సామగ్రి

కూలి పనులకు వచ్చి.. కానరాని లోకాలకు

- విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి
- త్రుటిలో బయటపడిన మరో ముగ్గురు
- అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపణలు



సోమన్న మృతదేహం



మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 25: మండలంలోని పాంనూర్ గ్రామంలో విద్యుత్ లైన్లను ఏర్పాటు చేసే కూలీ పనులకు వచ్చి విద్యుదాఘాతానికి గురై బానోతు సోమన్న (30) అనే కూలీ మృతి చెందిన ఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాలకుర్తి మండలంలోని కొండాపూర్ గ్రామపరిధిలో గల హనుమాన్ తండాకు చెందిన మృతుడు బానోతు సోమన్నతో పాటు అదే తండాకు చెందిన లావుడ్య రమేష్, బానోతు సుమన్, దండిగ సింహాద్రిలు పాంనూర్ గ్రామంలో విద్యుత్ స్తంభాలకు తీగలు లాగే పనులకు వచ్చారు. తీగలు లాగే పనులను నిర్వహించే క్రమంలో ఐదుగురు కూలీలు విద్యుత్ అధికారులను ఎల్‌సీ తీసుకుంటామని అడిగారు. కాగా అధికారులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ జంపర్లు కట్ చేసి పనులు నిర్వహించాలని కూలీలకు సూచించారు. దీంతో ఐదుగురు కూలీలు జంపర్లు కట్ చేసి పనులకు ఉపక్రమించారు. ఇటీవల కురిసిన భారీ వర్షంతో గ్రామంలో విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. వాటి స్థానంలో నూతన స్తంభాలను ఏర్పాటు చేశారు. వాటికి విద్యుత్ లైన్లు లాగే క్రమంలో విద్యుత్ తీగకు ఒక్కసారిగా కరెంట్ సరఫరా వచ్చింది. దీంతో విద్యుత్ తీగను చేతితో పట్టుకొని ఉన్న సోమన్నతో పాటు మరో ముగ్గురు విద్యుదాఘాతానికి గురయ్యారు. సోమన్న అపస్మారకస్థితిలోకి వెళ్లగా, మరో ముగ్గురు స్వల్పంగా గాయపడ్డారు. అక్కడే ఉన్న స్థానికులు సోమన్నతో పాటు మరో ముగ్గురిని ఆటోలో ఎక్కించుకొని ఘన్‌పూర్ పీహెచ్‌సీకి తీసుకెళ్లారు. అపస్మారక స్థితిలో ఉన్న సోమన్నను పీహెచ్‌సీ వైద్యులు పరీక్షించగా అప్పటికే మృతి చెంది ఉన్నాడని తెలిపారు. సోమన్న మృతి చెందిన విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియపరచగా హనుమాన్ తండా నుంచి మృతుడి కుటుంబసభ్యులు పెద్ద ఎత్తున పీహెచ్‌సీకి తరలివచ్చారు. పీహెచ్‌సీ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేబట్టారు. విద్యుత్ అధికారులు వచ్చేదాకా మృతదేహాన్ని తరలించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ కుమారుడు మృతి చెందాడని ఆందోళన చేశారు. మృతుడి బంధువులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తరలిరావడంతో పోలీసులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఏసీపీ భీమ్‌శర్మ, సీఐ ముస్క రాజు, ఎస్సైలు నాగరాజు, రాజేందర్‌లు అక్కడి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులకు తగు న్యాయం జరిగేలా చూస్తామని నచ్చజెప్పారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజు తెలిపారు. విద్యుత్ అధికారులను సంప్రదించేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

WANTED
నవోదయ కోచింగ్ సెంటర్‌లో టీచింగ్ చేయుటకు
Maths English EVS FACULTY Part Full TIME
Non-Teaching Staff కావలెను
లేడి వార్డెన్, లేడి వంట మనిషి కావలెను.
పూర్తిగా హాస్టల్‌లో ఉండే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సం.ప్ర॥ : భీమారం, హన్మకొండ.
Cont : 9963203554

Economy Classified Display COLOUR CLASSIFIED DISPLAY
ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి - అధిక ప్రచారం పొందండి
బ్లాక్ & వైట్ స్క్వేర్ సెం.మీ. Rs.170/-
ప్రతి మంగళ వారం & శుక్ర వారం మాత్రమే కలర్ స్క్వేర్ సెం.మీ. Rs. 220/-
సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే...
వివరాలకు సంప్రదించగలరు
హన్మకొండ : 9985411677, 9985411676,
వరంగల్ : 9985406150, 9985408173
జనగామ : 9866431354, మహబూబాబాద్ : 9985418040
తొర్రూరు : 9985408003 జయశంకర్ : 9985401232

లింగనిర్ధారణ, గర్భస్రావాలు చేస్తున్న ముఠా అరెస్టు

ముఠా నుంచి స్కానింగ్ మిషన్ స్వాధీనం

వివరాలు వెల్లడించిన హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ దేవేందర్‌రెడ్డి

హనుమకొండ టౌన్, జూన్ 25 : ఎలాంటి అనుమతులు లేకుండా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, గర్భస్రావాలకు పాల్పడుతున్న ముఠా ను హనుమకొండ పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు హనుమకొండ ఏసీసీ దేవేందర్‌రెడ్డి మంగళవారం సాయంత్రం హనుమకొండ పోలీస్ స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. కుమార్‌పల్లికి చెందిన జంగా రాజమణి ఓ మహిళకు లింగనిర్ధారణ పరీక్షలు చేయాలని హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో గతంలో నర్సుగా పనిచేసిన కాజీపేట మండలం కడిపికొండకు చెందిన బస్కె. స్రవంతిని ఆశ్రయించింది. అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న ములుగుజిల్లా పత్తిప ల్లికి చెందిన కాశిరాజు దీలిప్ సహకారంతో వేయి స్తంభాల ఆలయం సమీపంలోని ఓ ఏరియాలో బాధిత మహిళకు లింగనిర్ధారణ పరీక్షలు చేయ గా అమ్మాయిగా నిర్ధారణ అయింది. దీంతో గర్భస్రావం చేయించాలని రాజమణి స్రవంతిని కోరడంతో కాశిబుగ్గలోని ఓ ప్రేవేట్ ఆసుపత్రిలోని ల్యాబ్‌టెక్నిషియన్‌గా పనిచేస్తున్న ఏకుల నరేశ్ అనే వ్యక్తి నుంచి గర్భస్రావం అయ్యేందుకు మాత్రలు తీసుకొని బాధిత మహిళకు అందజేశారు. టాబ్లెట్స్ వేసుకున్న బాధిత మహిళకు ఆరోగ్యం క్షిణించడంతో మహిళను చికిత్స కోసం హనుమకొండలోని ఓ ఆసుపత్రిలో చేర్పించి అక్కడి నుంచి తప్పించుకున్నారు. జరిగిన విషయం బాధిత మహిళ వైద్యురాలికి తెలపడంతో జిల్లా వైద్యాధికారికి సదరు వైద్యురాలు సమాచారం చేరవేసింది. వైద్యాధికారి ఇచ్చిన ఫిర్యాదుతో హనుమకొండ పోలీసులు దర్యాప్తు చేపట్టి గర్భస్రావాలకు పాల్పడుతున్న ముఠా సభ్యులను అదుపులోకి తీసుకొని నిందితుల నుంచి స్కానింగ్ మిషన్, 3 సెల్‌ఫోన్‌లు, ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. కాగా, నిందితురాలు స్రవంతి గతంలో ఇదే తరహాలో గర్భస్రావాలకు పాల్పడటంతో ఇంతేజార్‌గంజ్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ఇన్‌స్పెక్టర్ సతీష్, ఎస్సై శ్రావణ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల మధ్యలో గెస్ట్‌హౌస్?

రాత్రి సమయాల్లో డీజేల మోతలు

గ్రీవెన్స్‌లో కమిషనర్‌కు ఎల్బీనగర్ కాలనీ వాసుల ఫిర్యాదు

ఇంటి పేరిట అనుమతులు.. చాపకింద నీరులా కమర్షియల్ బిజినెస్

పోలీసులకు ఫిర్యాదు చేసిన బల్దియా అధికారులు

నిర్వాహకుడికి నోటీసులు జారీ



గెస్ట్‌హస్ మూసివేయాలని నిరసన తెలుపుతున్న స్థానికులు, ఇళ్ల మధ్యలో గెస్ట్‌హౌస్ నిర్వహిస్తున్న భవనం

వరంగల్ కార్పొరేషన్, జూన్ 25 : నిత్యం ప్రజల పలకరింపులు, రాకపోకల నడుమ ఉండే ప్రదేశం కలుషితంగా మారింది. ప్రజలు నివసించే ఇళ్ల మధ్య ఓ గెస్ట్‌హౌస్ హఠాత్తుగా పుట్టుకొచ్చింది. ఎలాంటి అనుమతులు లేకుండా ట్రిబుల్ బెడ్ రూం ఇంటిని గెస్ట్ హౌస్‌గా మార్చి విందులు, వినోదాలకు అప్పగించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతే కాకుండా రాత్రి సమయాల్లో అసాంఘిక కార్యకలాపాలు సాగుతున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో కాలనీవాసులు ముందుగా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోక పోవడంతో ఏకంగా నగర పాలక సంస్థ కమిషనర్‌కు సోమవారం గ్రీవెన్‌సెల్‌లో కలిసి ఫిర్యాదు చేశారు. గెస్ట్‌హౌస్‌కు అనుమతులు ఎవరు ఇచ్చారు ? ఏలాంటి అనుమతులు ఇచ్చారు ? ఇంటి కోసమా లేక లాడ్జీ కోసం అనుమతులు ఇచ్చారా ? అని వినతి పత్రం ఇచ్చారు. రంగంలోకి దిగిన బల్దియా అధికారులు పూర్తి వివరాలు సేకరించి ఇంతేజార్‌గంజ్ పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. బాధితులు, పోలీసులు, మున్సిపల్ అధికారులు తెలిసిన వివరాల ప్రకారం.. గ్రేటర్ వరంగల్ 21వ డివిజన్ ఎల్బీనగర్ సమీపంలోని టెలికాం కాలనీలో ఎమ్డీ అయూబ్ అనే వ్యక్తి ఇంటిని గెస్ట్‌హౌస్‌గా మార్చారు. ఈ ఇంటికి బల్దియా నుంచి ఇంటికి హౌస్ పర్పస్‌గా అనుమతులు పొందాడు. అప్పటి జీడబ్ల్యుఎంసీ అధికారులు ఇంటి నెంబర్ 11-23-1171 జారీ చేశారు. ఇంటి నిర్వాహకుడు ప్రస్తుతం దుబాయ్‌లో ఉంటుండగా అతడి సోదరుడు ఇంటి నిర్వహణ చూసుకుంటు అద్దెలు వసూలు చేస్తున్నాడు. గతంలో ఈ ఇంటిని పైన, కింద రెండు అంతస్తులు కలిపి కుటుంబాలకు అద్దెకు ఇచ్చే వారు. కానీ యజమానికి డబ్బు ఆశ కలిగి ఇంటిని ఒక్క సారిగా గెస్ట్ హౌస్‌గా మార్చారని చెబుతున్నారు. డబుల్ బెడ్‌రూం ఇంటిని కమర్షియల్ బిజినెస్ చేస్తూ నాలుగు రాళ్ల వెనకేసుకునే ప్రయత్నం చేశారు. గత మూడు మాసాలుగా గెట్ టూ గెదర్ పార్టీలకు, మీటింగులకు, అద్దెకు ఇస్తున్నట్టు ప్రచారం జరిగింది. శుభకార్యాలు లేని రోజు రాత్రి సమయాల్లో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అసాంఘిక కార్యకలాపాలుకు పాల్పడూ పెద్దగా అరుపులు, కేకలతో కునుకు లేకుండా చేస్తున్నారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు.

రాత్రి సమయాల్లో నిద్ర పోనివ్వరు!

ఇంటిని రాత్రి సమయాల్లో గెస్ట్‌హౌస్‌గా మార్చుతున్నారు. ప్రతీ రోజు దావత్‌లు, డీజేలు పెట్టి డ్యాన్స్‌లు చేస్తూ చుట్టుపక్కల వారికి నిద్ర లేకుండా చేస్తున్నారు. ఇదేమిటి? అని అడిగిన వారిపై దురుసుగా ప్రవర్తించడంతో పాటు దుర్భాషలాడుతున్నట్టు స్థానికులు వెల్లడించారు. రోజుకు రూ. 10 వేలు అద్దె ఇస్తే ఏదైనా చేసుకోవచ్చని అన్ని తాము చూసుకుంటామని నిర్వాహకులు హామీ ఇవ్వడంతో మూడు మాసాలుగా ఆ ఇంటిలో అసాంఘికం పెచ్చు మీరుతుందని స్థానికులు చెప్పారు.

గ్రీవెన్స్‌లో కాలనీవాసుల ఫిర్యాదు..

నగర నడి ఒడ్డున కాశిబుగ్గ ప్రాంతంలో అక్రమ గెస్ట్‌హౌస్ నిర్వహణపై స్థానిక టెలికం కాలనీ ప్రజలు బల్దియా గ్రీవెన్స్‌లో కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే కమిషనర్ పూర్తిస్థాయిలో విచారణ జరిపి తగిన చర్యలు చేపట్టాలని పబ్లిక్ హెల్త్ సీఎంహెచ్‌వో డాక్టర్ మల్లం రాజేష్‌ను ఆదేశించారు. నేరుగా సీఎంహెచ్‌వో రంగంలోకి దిగి సంబంధిత అధికారులు, సిబ్బందితో కలిసి దర్యాప్తు చేశారు. ప్రస్తుతం ఏఎస్ గెస్ట్‌హౌస్ నడుస్తున్న ఇంటికి రెసిడెన్సియల్ అనుమతి ఉందని ఇంకా ట్రేడ్‌లైసెన్స్, కమర్షియల్ నిర్వహణకు సంబంధించిన ఏలాంటి అనుమతులు లేవని గుర్తించారు. నిర్వాహకునికి నోటీసులు జారీ చేయాలని శానిటరి సిబ్బందిని సీహెంహెచ్‌వో ఆదేశించారు. నిర్వాహన నిలిపివేయాలని లేదంటే ఇంటి అనుమతులు రద్దు చేసి సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఇండ్ల మధ్యలో గెస్ట్‌హౌస్ నిర్వహిస్తూ అక్రమ దందా సాగిస్తునట్టు, వెంటనే నిలిపి వేయించాలని సీఎంహెచ్‌వో రాజేష్ మంగళవారం ఇంతెజర్‌గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిర్వాహకులపై తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించినట్టు తెలిపారు.

గెస్ట్‌హౌస్ తీయించండి


ఇళ్ల మధ్యలో మూడు మాసాల క్రితం గెస్ట్‌హౌస్ ఏర్పాటు చేసి రాత్రి సమయాల్లో డీజేలు, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో మాదిరిగానే డబుల్‌బెడ్ రూం ఇల్లును కుటుంబాలు నివసించేందుకు అద్దెకు ఇస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కాలనీ వాసులు అంటున్నారు. మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి గెస్ట్‌హౌస్ ముందు నిరసనకు దిగారు. నిర్వాహకునికి డబ్బు, రాజకీయ అండదండలతో ఇదంతా చేస్తున్నాడని ఆరోపిస్తున్నారు. పోలీసులు స్పందించి చర్యలు చేపట్టకపోతే సీపీని కలిసి ఫిర్యాదు చేస్తామని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు

రైతులకు సబ్సిడీపై డ్రిప్ పరికరాలు

అర్హులైన వారి నుంచి దరఖాస్తుల స్వీకరణ

బాలసముద్రం, జూన్ 25: ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం సబ్సిడీలో డ్రిప్ అందిస్తుందని జిల్లా పట్టు, ఉద్యాన వన శాఖ అధికారి సుద్దాల శంకర్ మంగళవారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పాం, ఇతర ఉద్యానవన పంటల రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. గతంలో పండ్ల తోటలు, కూరగాయలు, మామిడి, మిరప, పలు రకాల పంటలు సాగు చేస్తున్న రైతులకు సబ్సిడీ ద్వారా డ్రిప్ పరికరాలు గతంలో అందక పోవడంతో సొంత డబ్బులతో ఏర్పాటు చేసుకోవడంతో రైతులకు రుణభారం కలిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం సబ్సిడీ, ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీ, పెద్ద రైతులకు 80 శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ కూరగాయలు, పండ్ల తోటలు, ఆయిల్ పాం సాగు చేస్తున్న రైతులు మీ సేవల ద్వారా పట్టా పాసు బుక్, ఆధార్‌కార్డుతో దరఖాస్తు చేసిన రసీదుతో పాటు బ్యాంకు డీడీలు సదర్ కార్యాలయంలో అందించాలని తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న 15 రోజులలో రైతులకు సబ్సిడీ సంబంధించిన డ్రిప్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
తారకరామ 70 - కాచిగూడ (తెలుగు 3D)
శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (3D తెలుగు) ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మల్లికార్జున 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
భ్రమరాంబ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

తెలుగు 2D
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
రంగ 70ఎంఎం - జీడిమెట్ల | శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | మహాలక్ష్మి 35 ఎ/సి - కొత్తపేట | శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | శ్రీకృష్ణ 70 ఎ/సి - ఆలియాబాద్
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | తాటిక్షరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | స్వప్న 70ఎంఎం - కాటేదాన్
ముకుంద్ 70 - మేడ్చల్ | శివశక్తి 70 ఎంఎం - కాప్రా | స్వప్న 35ఎంఎం - కాటేదాన్
రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | వైజయంతి 70 ఎ/సి - నాచారం | సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం

తెలుగు 3D

హిందీ 3D

GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



వరంగల్ | నిజామాబాద్ | ఖమ్మం | మహబూబ్‌నగర్ | కరీంనగర్ | నల్లగొండ | ఆదిలాబాద్ | మెదక్ | రంగారెడ్డి | రాయచూర్

FAMILY ENTERTAINMENT నేడే చూడండి



PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 11.00am
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30am
వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
జూన్ 27 నుండి
PARAM JYOTHI FILMS 9848028739

SWEET WONDERFUL LOVE STORY నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,6.00 Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.45,7.15
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,6.05
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.25pm | సినీమార్క్ - ఆర్.సి.పురం 10.50am
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.10am | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.50am
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 11.30am | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.15pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.30pm | ఏషియన్ రాధిక - కాప్రా 1.35pm
PVR గలేరియా - పంజాగుట్ట 4.55pm | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.50am
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.25pm | ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.45pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 7.50pm | సినిమాస్ - బాలానగర్ 2.30pm
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 1.25pm | సినిమాస్ - చందానగర్ 2.30pm
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 11.40am | సినీటౌన్ - మియాపూర్ 10.00pm
PVR ఎస్ఐ హోమ్ - మల్లాపూర్ 2.25pm | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.20pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.15pm | మూవీటైమ్ - అమీర్‌పేట 8.00pm
బిఎస్ఎమ్ - మలక్‌పేట 2.30pm | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.35pm
అలోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.55pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 4.35pm
SUNCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717


BLOCKBUSTER SUPERHIT నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND 11.00,2.15,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 11.15,6.15
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.45am | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.45pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.25pm | మంత్రామాల్ - అత్తాపూర్ 12.30pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.10am | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.15pm
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 10.15am | సినీమార్క్ - ఆర్.సి.పురం 7.30pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 12.50pm | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
PVR గలేరియా - పంజాగుట్ట 5.35pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.25am
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.35pm | ఏషియన్ రాధిక - కాప్రా 10.45am
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 7.50pm | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.50am
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 4.55pm | ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.45pm
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 5.00pm
RUSHIKESHWAR FILM DISTRIBUTOR 9849076540

డెంగీ.. కలవరం!

- 'నాలుగు వేరియంట్ల' వార్తలతో జనం బెంబేలు
- ఉమ్మడి జిల్లాలో గతేడాది 821 పాజిటివ్ కేసుల నమోదు
- ఈ ఏడాది ఇప్పటి వరకు 100 కేసులు వెలుగులోకి!



వరంగల్ మెడికల్, జూన్ 25 : వానాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే కాలం. ముఖ్యంగా డెంగీ, మలేరియా లాంటి విష జ్వరాలు విజృంభించే కాలం. ప్రతీ ఏడు లాగే ఈ సారి కూడా డెంగీ, మలేరియా కేసులు ప్రజలను భయపెడుతున్నాయి. ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పాజిటివ్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. గతంలో ఏజెన్సీకి పరిమితమైన దోమకాటు వ్యాధులు పట్టణీకరణ వాతావరణ మార్పులతో నగరాల్లోనూ విజృంభిస్తున్నాయి. రాష్ట్రానికి డెంగీ ముప్పు పొంచి ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేయడంతో పాటు డెంగ్యూ కారక నాలుగు వేరియంట్లు రాష్ట్రంలో కనిపిస్తున్నట్లు వైద్య వర్గాలు వెల్లడిస్తున్నాయి. డీఈఎన్‌వి 1, డీఈఎన్‌వీ 2, డీఈఎన్‌వీ 3, డీఈఎన్‌వీ 4 ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. కొన్ని సార్లు రెండు మూడు వేరియంట్లు ఒకేసారి దాడి చేసే ప్రమాదం ఉన్నట్లు హెచ్చరించింది. ఫలితంగా డెంగీ బారిన పడినవారంతా తీవ్రమైన ఇబ్బందులు పడతారని తెలిపింది. ఈ వార్తల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆస్పత్రిలో అవసరమైన కిట్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ ఏడాది ఇప్పటి వరకు 100కు పైగా డెంగీ పాజిటివ్ కేసులు నమోదైనట్లు గణాంకాల ద్వారా తెలుస్తోంది.

ఉమ్మడి జిల్లాలో ప్రస్తుత పరిస్థితిలా..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా డెంగీ పాజిటివ్ కేసులు నమోదవుతూనే ఉన్నాయి. గతేడాది జిల్లా వ్యాప్తంగా 93 మలేరియా పాజిటీవ్ కేసులు, 821 డెంగీ పాజిటీవ్ కేసులు నమోదయినట్టు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఏడాది జనవరిలో వరంగల్‌లో 12, హనుమకొండలో 6, ములుగు 5, మహబూబాబాద్ 2, భూపాలపల్లి 4 డెంగీ కేసులు నమోదయ్యాయి. ఫిబ్రవరి నెలలో వరంగల్‌లో 4, హనుమకొండలో 5, ములుగులో ఒకటి, జనగామలో 4, మహబూబాబాద్‌లో 5, భూపాలపల్లిలో ఒక కేసు నమోదైంది. మార్చిలో వరంగల్‌లో 6, హనుమకొండలో 3, ములుగులో 4, మహబూబాబాద్‌లో 4, భూపాలపల్లిలో 3 కేసులు వెలుగులోకి వచ్చాయి. ఏప్రిల్‌నెలలో వరంగల్‌లో 6, హనుమకొండ 2, మహబూబాబాద్ 2, భూపాలపల్లి 5, మే నెలలో వరంగల్‌లో 3, హనుమకొండలో 2, జనగామలో ఒకటి, మహబూబాబాద్ 2 నమోదయ్యాయి. జూన్‌లో ఇప్పటి వరకు వరంగల్‌లో 3, హనుమకొండలో 3, ములుగు, జనగామ ఒక్కొక్క కేసు, భూపాలపల్లిలో రెండు డెంగీ పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

వైద్య పరీక్షలే కీలకం

డెంగీ నిర్ధారణలో వైద్య పరీక్షలే కీలకంగా మారాయి. ఐజీఎం పరీక్షలోనే కచ్చితత్వం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. కేవలం ప్లేటిలెట్ కౌంట్, డెంగీ స్ట్రిప్ టెస్ట్, సీరమ్ టెస్ట్ విధానంలో డెంగీని నిర్ధారించడం శాస్త్రీయం కాదని వైద్య ఆరోగ్యశాఖ స్పష్టం చేస్తోంది. ప్లేట్‌లెట్ సంఖ్య 20వేల లోపు పడిపోతే ప్రమాదకరమని గుర్తించాలని 15వేల కన్నా తగ్గితే మరణాలు సంభవిస్తాయని వైద్యులు చెబుతున్నారు. డెంగీ జ్వరం వస్తే తీవ్రతలు తగ్గించేందుకు చల్లని నీటిలో మెత్తని వస్త్రం లేదంటే స్పాంజీని ముంచి శరీరాన్ని తుడవాలి. తక్షణ శక్తినిచ్చే పౌడర్లు, పండ్ల రసాలు తాగించాలి. దీని వల్ల జ్వరతీవ్రత తగ్గి ప్లేట్‌లెట్స్ అదుపులోకి వస్తాయి. విధిగా ఫ్రైడేను డ్రైడేగా పాటించి పరిశుభ్రతను పాటించాలి. పగటిపూట దోమలు కుట్టకుండా చూసుకోవాలి. డెంగీ జ్వరం వచ్చిన వారిలో ఉన్నట్లుండి తీవ్ర జ్వరం, భరించలేని తలనొప్పి వస్తుంది. కళ్లు తెరవడం కూడా కష్టంగా ఉంటుంది. కదిపితే నొప్పి వస్తుంది. చర్మంపై దద్దుర్లు అయినట్లు కనిపించడం, కీళ్లనొప్పులు, కండరాల నొప్పులు ఉంటాయి. అధిక దాహం రక్తపోటు పడిపోవడం ఉంటుంది. డెంగీని గుర్తిస్తే 80 శాతం వరకు ఎటువంటి ప్రమాదం లేకుండా చికిత్స పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు.

ప్రైవేట్ ఆస్పత్రుల్లో దోపిడీ

ప్రతీ సంవత్సరం సీజన్ జ్వరాలతో బాధపడే రోగులను ప్రైవేట్ ఆస్పత్రులు దోపిడీ చేస్తున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. డెంగీ విషయంలో సాధారణంగా ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకపోతే 20 వేల వరకు ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గిన నష్టం లేదని, అనారోగ్య సమస్యలు ఉన్నప్పుడు 50 వేల వరకు ప్లేట్లెట్లు తగ్గిన ఇబ్బంది లేదని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. చాలా కేసుల్లో సాధారణ జ్వరానికి చేసిన విధంగానే వైద్యం చేస్తే సరిపోతుందని అంటున్నారు. కానీ ప్రైవేట్ ఆస్పత్రులు 50 వేలకు పైగా ప్లేట్‌లెట్స్ ఉన్నప్పటికీ ఐసీయూలో ఉంచి ప్లేట్లెట్లు ఎక్కిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. నాలుగైదు రోజులు ఉంచుకొని రూ.50వేల నుంచి రూ.2లక్షల వరకు ఫీజు వసూలు చేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. సాధారణ రోగులకు అవసరం లేకున్నా ఆస్పత్రుల్లో ఉంచుకొని రూ. 30 నుంచి 50 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నట్లు సైతం ఆరోపణలు ఉన్నాయి. తప్పుడు డెంగ్యూ రిపోర్టులతో, ప్లేట్‌లెట్స్ తగ్గిపోతున్నాయని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు ఫిర్యాదులు ప్రభుత్వానికి చేరుతున్నాయి.



ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గినా ఆందోళన వద్దు

డాక్టర్ కె.వెంకట రమణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి. వరంగల్

ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గినా రోగులు ఆందోళన చెందవద్దు. 50వేల లోపు సంఖ్య తగ్గితే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మేమంతా అప్రమత్తంగా ఉన్నాం. సరిపడా మందులు అందుబాటులో ఉన్నాయి. నిర్లక్ష్యం చేస్తేనే షాక్ సింద్రోమ్‌లోకి వెళతారు. దోమతెరలు వాడాలి. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించాం. నర్సంపేట, వరంగల్, వర్ధన్నపేటలను యూనిట్లుగా తీసుకొని కీటక జనిత వ్యాధుల నియంత్రణకు చర్యలు చేపట్టాం. దోమల నివారణకు ఉపయోగించే స్ప్రే అందుబాటులో ఉంది. ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నాం. పాజిటివ్ కేసులున్నచోట చుట్టుపక్కల ఉన్న 50 మంది నుంచి రక్త నమూనాలు సేకరిస్తున్నాం. ఎంజీఎం, నర్సంపేటలలో బ్లడ్ బ్యాంకులున్నాయి. కేఎంసీలోని వైరాలజీ ల్యాబ్‌లో ఎన్ఎస్ 1, ఐజీఎం డెంగీ నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ ల్యాబ్‌లలో మాత్రమే పరీక్షలు చేయించుకుంటే మంచిది.

నిట్‌తో ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఎంవోయూ



ఎంవోయూ మార్చుకుంటున్న నిట్ డైరెక్టర్ సుబుధి, ఏఏఐ డైరెక్టర్ హజారీ, తదితరులు

వరంగల్ ఎడ్యుకేషన్, జూన్ 25 : వరంగల్ జాతీయ సాంకేతిక సంస్థతో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా సివిల్ ఏవియేషన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. మంగళవారం నిట్ క్యాంపస్‌లో నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, ఏఏఐ, బేగంపేట డైరెక్టర్ పీకే. హజారీలు ఎంవోయుపై సంతకాలు చేశారు. ఈ ఎంవోయూతో రెండు సంస్థల ఉద్యోగులు, విద్యార్థులు, ఇంజనీర్లు, రీసెర్చ్ ఫెలోలు, అధ్యాపకుల మధ్య పరస్పర సంబంధాలు మెరుగుపడుతాయని సుబుధి పేర్కొన్నారు. రెండు సంస్థలు సంయుక్తగా జ్ఞానాన్ని పంచుకోవడం, వృత్తిపరమైన అభివృద్ధి సమావేశాలు, వర్క్‌షాప్‌లు తదితర కార్యక్రమాలకు అంకురార్పణ జరుగుతందన్నారు. నిట్ విద్యార్థులు ఏఏఐలో శిక్షణ పొందుతూ విమానయాన రంగానికి సంబంధిత అవసరాలపై దృష్టిసారిస్తారన్నారు. రన్‌వే డిజైన్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్, సేఫ్టీ, ఇంటలిజెంట్ ట్రాన్స్‌పోర్టేషన్ సిస్టమ్ తదితర అంశాలపై పరిశోధనలు, పరిష్కారాలు చేసే అవకాశం మెరుగుపడుతందన్నారు. ఈ కార్యక్రమంలో నిట్ వివిధ విభాగాల ప్రొఫెసర్లు, పరిశోధకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మందగించిన అన్నారం బ్యారేజీ పనులు

మహదేవపూర్, జూన్ 25: గత కొద్ది రోజులుగా ముమ్మరంగా సాగిన సరస్వతీ బ్యారేజీ (అన్నారం) పనులు మందగించాయి. వర్షాలు ప్రారంభం కావడంతో నెమ్మదించాయి. ఈనెల న పూణే నుంచి వచ్చిన నిపుణల బృందం ఇక్కడే మకాం వేసి వివిధ పరీక్షలు చేపడుతోంది. సోమవారం సుందిళ్ల బ్యారేజీ వద్దకు వెళ్లి తిరిగి మంగళవారం అన్నారం చేరింది. పది రోజులపాటు పరీక్షలు చేపట్టాల్సి ఉండగా ఇప్పటికే ఐదు రోజులు పూర్తయ్యాయి. వర్షాల కారణంగా ఈ పనుల్లో వేగం తగ్గినట్టు తెలుస్తోంది.

'మేడిగడ్డ' వద్ద కొనసాగుతున్న మరమ్మతులు

మహదేవపూర్ రూరల్, జూన్ 25 : భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీలోని 7వ బ్లాకులో చేపట్టిన తాత్కాలిక మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. సీసీ బ్లాకుల పునరుద్ధరణ పనులు పూర్తి కాగా షీట్‌ఫైల్ అమరిక పనులు పూర్తికావొచ్చాయి. బ్యారేజీకి దిగువన సీసీబ్లాకులతో పాటు దాని కింద ఉన్న కంకర రాళ్లపై ఐరన్ నెట్ వేసే పనులు కొనసాగుతున్నాయి. మట్టి నమూనాల సేకరణతో పాటు గ్రౌటింగ్ పనులు కొసాగున్నాయి.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

- ఇంటి సమీపంలో మృతదేహం లభ్యం
- మేతకు తీసుకెళ్లిన గొర్రెపిల్ల కూడా మృత్యువాత
- భర్తే హతమార్చాడని ఆరోపిస్తున్న కుటుంబ సభ్యులు
- భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఘటన



మృతి చెందిన సంఘటన స్థలంలో మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ నరేష్‌కుమార్, ఎస్సై సుధాకర్, ఇన్‌సెట్‌లో విస్లావత్ సుమతి (ఫైల్)

కృష్ణకాలనీ (భూపాలపల్లి), జూన్ 25: అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతి చెందింది. తన ఇంటి సమీపంలోనే ఆమె మృతదేహం లభ్యమైంది. భర్తే ఆ మహిళను హతమార్చాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటన భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగింది. మల్హర్ మండలం ఆన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన గుగులోతు రాజు, సమ్మక్కల కుమార్తె సుమత (28) వివాహం భూపాలపల్లి పట్టణ పరిధిలోని ఫక్కీర్‌గడ్డకు చెందిన విస్లావత్ హతిరాంతో 2016లో జరిగింది. వీరికి ఒక కుమారుడు సౌమిత్, కుమార్తె తేజల్ ఉన్నారు. మంగళవారం ఉదయం ఇంటి సమీపంలోని ఓపెన్‌కాస్ట్-2 పరిసరాల వద్ద గొర్రెపిల్లను మేపడానికి సుమత వెళ్లింది. కొద్ది సేపటికే ఆ ప్రదేశంలో సుమత విగతజీవిగా కనిపించింది. మృదేహం మెడలో చున్నీ చుట్టేసి ఉండగా, ఆమె వెంట తీసుకెళ్లిన గొర్రె పిల్ల కూడా చనిపోయి ఉంది. ఈ విషయాన్ని భర్త హతిరాం గ్రామస్తులకు వచ్చి చెప్పాడు. తన భార్యతోపాటు గొర్రెను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేశారని హతిరాం చెప్పడంతో ఇంటి చుట్టుపక్కల వారు అక్కడికి వెళ్లి చూడగా సుమత విగత జీవిగా కనిపించింది. పక్కనే గొర్రె పిల్ల కళేబరం పడి ఉంది.

భర్తే హత్య చేశాడా..?

సుమత మృతిపై ఆమె కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది ముమ్మాటికీ హత్యే అని ఆరోపిస్తున్నారు. సుమతతో ఏడాది కాలంగా హతిరాం చీటికిమాటికి గొడవ పడుతున్నాడని, మరో మహిళతో అతడికి వివాహేతర సంబంధం ఉందని అంటున్నారు. ఈ క్రమంలోనే అతడు భార్యను హత్య చేశాడని ఆరోపిస్తున్నారు. ఇంటి సమీపంలోని ఓసీ-2 పరిసర ప్రాంతానికి తన వెంట గొర్రెపిల్లను మేపడానికి సుమత వెళ్లిందని, కొద్దిసేపటికే హతిరాం కూడా అక్కడికి వెళ్లి ఆమెతో గొడవపడ్డాడని, మెడ చుట్టూ చున్నీ బిగించి హత్య చేశాడని అంటున్నారు. వెంట ఉన్న గొర్రెపిల్లను కూడా చంపేశాడని ఆరోపిస్తున్నారు. సుమత హత్య నెపాన్ని వేరే వ్యక్తుల మీద నెట్టేసేందుకు అతడు ప్రయత్నిస్తున్నాడని అంటున్నారు.

సంఘటన స్థలాన్ని భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు, భూపాలపల్లి, చిట్యాల సీఐలు నరేష్‌కుమార్, మల్లేష్ యాదవ్, ఎస్సై సుధాకర్ సందర్శించారు. సుమత మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భూపాలపల్లి వంద పడకల ఆస్పత్రికి తరలించారు. హతిరాంను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేష్ కుమార్ తెలిపారు.

డిసెంబరు నాటికి అమృత్ భారత్ రైల్వేస్టేషన్‌గా వరంగల్

- సికింద్రాబాద్ డీఆర్ఎం భరతేష్ కుమార్ జైన్
- విజయవాడ వరంగల్ మార్గంలో పనుల పరిశీలన

గిర్మాజీపేట, జూన్ 25 : అమృత్ భారత్ రైల్వేస్టేషన్ పథకం కింద రూ.18 కోట్లతో చేపట్టిన వరంగల్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు డిసెంబరు నాటికి, విజయవాడ-వరంగల్ లైన్ పనులు మార్చి 2025 నాటికి పూర్తవుతాయని సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్(డీఆర్ఎం) భరతేష్ కుమార్ జైన్ చెప్పారు. మంగళవారం డీఆర్ఎం విజయవాడ- వరంగల్ రైల్వేమార్గంలో విజయవాడ, మధిర, డోర్నకల్, మహబూబాబాద్, వరంగల్ రైల్వేస్టేషన్‌లలో జరుగుతున్న అభివృద్ధి పనులతోపాటుగా, రైల్వేస్టేషన్లలో వసతులను పరిశీలించారు. డోర్నకల్, మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌లను పరిశీలించిన అనంతరం ప్రత్యేక రైలులో సాయంత్రం వరంగల్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. నాల్గవ ప్లాట్‌ఫాం, తినుబండరాల స్టాల్‌ను తనిఖీ చేసి చేశారు ప్రధాన ద్వారం వద్ద కాకతీయ తోరణం తరహాలోనే ఏనుగు విగ్రహాలతో కూడిన స్తంభాలు అద్భుతంగా తీర్చిదిద్దుతున్నట్లు అధికారులు డీఆర్ఎంకు వెల్లడించారు. మొదటి ప్లాట్‌ఫాంపై నూతనంగా అభివృద్ధి చేస్తున్న స్టేషన్ మేనేజర్ గది, వీఐపీ లాంజ్, ప్రయాణికుల వసతి మందిరాల నిర్మాణం పనులను పరిశీలించారు. అనంతరం డీఆర్ఎం మాట్లాడుతూ అమృత్ భారత్ రైల్వేస్టేషన్ పథకం కింద రూ.18 కోట్లతో రైల్వేస్టేషన్ అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రెండు ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు సరిపోక పోతుండటంతో రూ.12కోట్ల జీఆర్‌పీ స్టేషన్ ముందు 3వ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు. మిగిలిన రూ.6కోట్లతో నాలుగు ప్లాట్‌ఫారాలపై కవర్ షెడ్‌లు, ప్రయాణికుల విశ్రాంతి మందిరాలు, ప్రయాణికుల భోజన వసతుల కోసం రైల్వే కోచ్ రెస్టారెంట్ ఏర్పాటు చేస్తున్నట్లు డీఆర్ఎం వివరించారు. డీఆర్ఎం పర్యటనలో ఏడీఆర్ఎం (నిర్మాణాలు) నాయుడు, సికింద్రాబాద్, కాజీపేటలకు చెందిన వివిధ విభాగాల రైల్వే అధికారులు, వరంగల్ రైల్వేస్టేషన్ మేనేజర్ బాలరాజు, సీసీఐ రాజ్‌గోపాల్ అధికారులు పాల్గొన్నారు.



వరంగల్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులపై అధికారులతో మాట్లాడుతున్న డిఆర్ఎం



డోర్నకల్‌లో క్రూ బుకింగ్ లాబీలో రికార్డులను పరిశీలిస్తున్న బర్తేష్‌కుమార్‌జైన్



వరంగల్ రైల్వేస్టేషన్ అమృత్ భారత్ అభివృద్ధి పనులు పరిశీలిస్తున దీఆర్ఎం

అప్రమత్తతతోనే రైలు ప్రమాదాల నివారణ

డోర్నకల్ (మహబూబాబాద్ జిల్లా): విధి నిర్వహణలో ఉండే ఉద్యోగులు, లోకోపైలెట్‌లు, అసిస్టెంట్ లోకోపైలెట్‌లు అప్రమత్తంగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చునని దక్షిణమధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ బర్తేష్‌కుమార్‌జైన్ అన్నారు. మంగళవారం విజయవాడ నుంచి ప్రత్యేక రైలు ద్వారా డీఆర్ఎం డోర్నకల్ జంక్షన్‌కు చేరుకున్నారు. జంక్షన్‌లోని రైల్వే క్రూ బుకింగ్ లాబీని సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం లోకో పైలెట్‌లు, అసిస్టెంట్ లోకో పైలెట్‌లు, రన్నింగ్‌స్టాఫ్‌ను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.

రైళ్లను పునరుద్ధరించాలని వినతి..

డోర్నకల్ రైల్వే జంక్షన్‌కు వచ్చిన డీఆర్ఎంకు మాజీ డీఆర్‌యూసీసీ మెంబర్ షైనుపాష రైళ్లను పునరుద్దరించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. కాజీపేట -డోర్నకల్, డో ర్నకల్-విజయవాడ, పెద్దపల్లి-విజయవాడ, విజయవాడ-పెద్దపల్లి, కాజీపేట-మణుగూరు, మణుగూరు-కాజీపేట ప్యా సింజర్ రైళ్లను గతంలో రద్దు చేశారని, వాటిని పునరుద్ధరించాలని కోరారు. ఏడీఆర్ఎం గోపాల్‌నాయక్, సీనియర్ డీసీ ఎం బాలాజీకిరణ్, సీనియర్ డీవోఎం మణికుమార్, సీనియర్ డీఈ టీఆర్ఎస్‌వో విష్ణువర్ధన్, ఎస్ఎం శోభన్‌ప్రసాద్, సీఅండ్ డబ్ల్యూ బాబు, డీఆర్‌యూసీసీ మాజీ సభ్యులు ఖాద ర్, జైన్‌సమాజ్ ప్రతినిధులు మహేందర్‌కుమార్‌జైన్, సుమీర్‌చందర్‌జైన్, పదం కుమార్‌జైన్, అభిషేక్‌జైన్ పాల్గొన్నారు.

- గార్ల : మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్‌లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలుపుదల చేసి ప్రయాణికుల ఇబ్బందులను తీర్చాలని కోరుతూ డీఆర్ఎం భరత్‌కుమార్ జైన్‌కు మండల వాసులు కలిసి, వినతిపత్రం అందజేశారు.

కారు, ఆటో ఢీకొని వ్యక్తి దుర్మరణం



మృతి చెందిన సుధాకర్‌రెడ్డి

నెల్లికుదురు, జూన్ 25 : కారు, ఆటోను ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని కాచికల్ శివారు ఆకేరువాగు బ్రిడ్జి సమీపంలో మంగళవారం జరిగింది. ఎస్సై క్రాంతికిరణ్ కథనం ప్రకారం. తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన అనుమాండ్ల సుధాకర్ రెడ్డి (45) తొర్రూరు అమృత బేకరిలో పని చేస్తున్నాడు. ఈ క్రమంలో ఆటోలో బ్రెడ్ ప్యాకెట్‌లను తొర్రూరు నుంచి నెల్లికుదురుకు తరలిస్తున్న క్రమంలో భద్రాది కొత్తగూడెం జిల్లా టేకులపెల్లి మండలం గోల్యతండాకు చెందిన మలోత్ వెంకటేష్ కారులో తొర్రూరు నుంచి నెల్లికుదురు వైపునకు వెళ్తుండగా, ఆటోను ఢీకొట్టడంతో ఆటోబోల్తా పడి సుధాకర్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య అనుమాండ్ల సరిత ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కారును పోలీస్‌స్టేషన్‌కు తరలించి, సుధాకర్‌రెడ్డి మృతికి కారకుడైన మాలోత్ వెంకటేష్ పై కేసు నమోదు చేశారు. మృతదేహన్ని పోస్టుమార్టంకు తరలించినట్లు ఎస్సై క్రాంతికిరణ్ పేర్కొన్నాడు.

మామను హతమార్చిన అల్లుడికి జీవిత ఖైదు

వరంగల్ లీగల్, జూన్ 25: కూతుర్ని వేధింపులకు గురి చేయడాన్ని నిలదీసిన మామను హత్య చేసిన నిందితుడు పోతరాజు వెంకటేశ్‌కు యావజ్జీవ కారాగార శిక్ష, రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ హ నుమకొండ జిల్లా మొదటి అదనపు సెషన్సు జడ్జి బి.అపర్ణాదేవి మంగళ వారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. హసన్‌పర్తికి చెం దిన నిందితుడు పోతరాజు వెంకటేశ్‌తో నడికూడ మండలం కంఠాత్మకూరు గ్రామానికి చెందిన జక్కు ఎల్లయ్య కూతురు స్వాతితో 2013లో వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు. పెళ్లి సమయంలో మెడికల్ షాపులో పనిచేసే తర్వాత ఖాళీగా ఉండి తరుచూ చిన్న చిన్న విషయాలకు భార్యతో గొడవ పడుతుండేవాడు. స్వాతి తండ్రి అప్పుడప్పుడు కూతురు ఇంటికి వెళ్లి ఖర్చుల నిమిత్తం డబ్బులు కూడా ఇస్తుండేవాడు. రెండుసార్లు పంచాయి తీలు కూడా నిర్వహించి గొడవ లేకుండా కలిసి ఉండాలని పెద్ద మనుషు లు సూచించారు. ఇదిలా ఉండగా 2020 అక్టోబరు 6న తన ఇంటికి వచ్చిన మామ ఎల్లయ్యను మద్యం తాపించేందుకు చెరువువద్దకు తీసుకెళ్లాడు. అనంతరం తనతో తెచ్చుకున్న గొడ్డలితో కట్టి చంపి చెరువులో పడేశాడు. మరునాడు పోలీసులు కేసు దర్యాప్తు చేసి నిందితుడు పోతరాజు వెంకటేశ్ తన మామ జక్కు ఎల్లయ్యను చంపినందుకు హత్యా కేసు నమోదు చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువైనందున నిందితుడికి జీవితఖైదు, రెండు వేల రూపాయల జరిమాన విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు.

ప్రభుత్వ నిబంధనలు పాటించాలి



తనిఖీ నిర్వహిస్తున్న టాస్క్‌ఫోర్స్ బృందం

వరంగల్ మెడికల్, జూన్ 25 : అన్ని ప్రైవేటు ఆస్పత్రులు, క్లినిక్‌లు, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం 2010లో పేర్కొన్న నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని నాల్గవ జోన్ టాస్క్ ఫోర్స్ బృందం అధికారి డాక్టర్ వి.రాజేశఖర్ తెలిపారు. మంగళవారం బృందం సభ్యులతో కలిసి హనుమకొండ, వరంగల్ జిల్లాలోని పలు ఆస్పత్రులు, క్లినిక్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఆస్పత్రి యాజమాన్యం తాము అందిస్తున్న సేవలు వివరాలు, డాక్టర్ల వివరాలు, సేవలకు సంబంధించిన ధరల పట్టికను అందరికి కనిపించేలా ప్రదర్శించాలన్నారు. ఫైర్ సేఫ్టీ, మెడికల్ వ్యర్థాలకు సంబంధించి ప్రమాణాలకు అనుగుణంగా ఏర్పాట్లు ఉం డాలన్నారు. రికార్డులు సైతం సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బృం దం సభ్యులు కిరణ్‌రెడ్డి, నిరంజన్‌రావు, జి.ప్రసన్న కుమార్, వి.అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ డిపో నుంచి కొత్త బస్సు సర్వీసులు

బాలసముద్రం, జూన్ 25: వరంగల్ డిపో నుంచి గుంటూరు, కూకట్ పల్లి, శ్రీశైలంలకు అదనంగా కొత్త ఏసీ రాజధాని సర్వీస్‌లను, సూపర్ లగ్జరీ బస్సులను ప్రారంభిస్తున్నట్లు వరంగల్-1 డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నుంచి హనుమకొండ నుంచి ఉదయం 7 గంటల నుంచి గుంటూరుకు సర్వీస్ నడుపనున్నట్లు తెలిపారు. హనుమకొండ నుంచి కూకట్‌పల్లికి ఉదయం 5.30గంటలకు, సాయంత్రం 4.15 గంటలకు కూకట్‌పల్లి నుంచి హనుమకొండకు సర్వీస్ నడుపనున్నట్లు తెలిపారు. హనుమకొండ నుంచి శ్రీశైలంకు ఉదయం 7 గంటలకు, 10.30 గంటలకు శ్రీశైలం నుంచి హనుమకొండకు ఉదయం 7.40 గంటలకు, 8 గంటలకు కొత్త సూపర్ లగ్జరీ బస్సులు నడుపనున్నట్లు డిపో మేనేజర్ మహన్‌రావు తెలిపారు. ఈ కొత్త సర్వీసు బస్సులను ప్రయాణీకులు వినియోగించుకోవాలన్నారు.

బీపీఈడీ రీ షెడ్యూల్ పరీక్షల టైంటేబుల్ విడుదల

కేయూ క్యాంపస్, జూన్ 25 : కాకతీయ యూనివర్సిటీ బీపీఈడీ నాల్గవ సెమిస్టర్ పరీక్షల రీషెడ్యూల్‌ను మంగళవారం కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ శ్రీరామోజు నరసింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ చాడ రాధికారెడ్డిలు విడుదల చేశారు. జూన్ 29, జూలై 1, 3, 5వ తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. కేయూ క్యాంపస్‌లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, ఖమ్మంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పరీక్షల కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

అటవీ భూములను కాపాడాలి

గూడూరు, జూన్ 25 : అటవీ భూములు ఆక్రమణకు గురికాకుండా అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని అడ్వకేట్ బొద్దు కిరణ్, వెంగంపేట కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం వెంగంపేట గ్రామంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అటవీ భూములను యథేచ్ఛగా ఆక్రమించుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వెంగంపేట శివారులో గ్రామానికి సంబంధంలేని వ్యక్తులు అటవీ భూమిని ఆక్రమించాలని చూస్తున్నారని ఆరోపిం చారు. గ్రామా నికి సంబంధించిన కొంతమందికి ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. అధికారుల పర్యవేక్షణ లోపం తోనే ఈ తరహా హక్కుపత్రాల జారీ జరిగిందని ధ్వజమెత్తారు. తునికాకు కూలీలకు సంబంధించిన బోనస్ డబ్బుల చెల్లింపుల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. కూలీల అకౌంట్లలో పడాల్సిన డబ్బులు మధ్య దళారుల అకౌంట్లలో పడ్డాయని పేర్కొన్నారు. అటవీశాఖ అధికారులు పారదర్శకంగా వ్యవహరించి, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో బొద్దు వెంకటయ్య, సాయిలు, స్వామి, యాకస్వామి పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బొద్దు కిరణ్




ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను కలిసిన కావ్య, శ్రీహరి

హనుమకొండ సిటీ, జూన్ 25 : ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను వరంగల్ లోకసభ సభ్యురాలు డాక్టరు కడియం కావ్య, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం ఢిల్లీలో కలిసి శాలువాతో సన్మానించారు. ఎంపీగా కడియం కావ్య ప్రమాణ స్వీకారం చేయనున్న క్రమంలో ఖర్గే ఆమెను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు.

ఆర్య వైశ్య విద్యార్థినులకు హాస్టల్ వసతి

వాసవి హాస్టల్ ట్రస్ట్ జాయింట్ సెక్రటరీ గట్టు మహేశ్‌బాబు



వరంగల్ కల్చరల్, జూన్ 25 : ఆర్య వైశ్య విద్యార్థినులకు హైదరాబాద్‌లో హాస్టల్ వసతి కల్పిస్తున్నట్లు వాసవి హాస్టల్ ట్రస్ట్ జాయింట్ సెక్రటరీ గట్టు మహేశ్‌బాబు తెలిపారు. వాసవి ఆర్య వైశ్య హాస్టల్ ట్రస్ట్ ఛైర్మన్ గంజి రాజమౌళి గుప్తా ఆధ్వర్యంలో నూతనంగా ఆధునిక వసతులతో బాలికల కోసం ప్రత్యేకంగా వసతి గృహం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ముషిరాబాద్, హైదరాబాద్‌లలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జులై 1వ తేదీ నుంచి ప్రారంభమయ్యే హాస్టల్‌లో ప్రవేశాల కోసం డిగ్రీ, పీజీ చదివే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అర్హులైన వైశ్య ప్రతిభావంతులైన విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 8099839966, 8341785462 మొబైల్ నెంబర్లలో సంప్రదించాలని గట్టు మహేశ్‌బాబు సూచించారు.

విధుల నిర్వహణలో అలసత్వం వద్దు
అదనపు డీసీపీ సురేష్ కుమార్

వరంగల్ క్రైం, జూన్ 25 : వ్యక్తిగత భద్రతా సిబ్బంది విధుల నిర్వహణలో అలసత్వం వహిం చకూడదని అదనపు డీసీపీ సురేష్ కుమార్ సూచించారు. మంగళవారం హనుమకొండలోని కమిషనరేట్ కార్యాలయంలో కమిషనరేట్ పర్సనల్ సెక్యూరిటీ వింగ్ ఇన్‌చార్జి డీఎస్పీ నర్సిరెడ్డి ఆధ్వర్యంలో వ్యక్తిగత భద్రతా సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. భద్రత కల్పిస్తున్న వ్యక్తులను శత్రువుల నుంచి ఎలాంటి ప్రాణాపాయం లేకుండా పరిరక్షించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ సురేష్ కుమార్ మాట్లాడుతూ.. వ్యక్తిగత భద్రతా సిబ్బందిగా విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. శత్రువులకు ఏ మాత్రం అవకాశం కల్పించినా భారీ మూల్యం చెల్లించు కోవాల్సి వస్తుందన్నారు. వ్యక్తిగత భద్రతా సిబ్బంది అన్ని రకాల ఆయుధాలను వినియో గించడంలో నిష్ణాతులై ఉండాలన్నారు. ఆరోగ్య రక్షణకు నిరంతరం వ్యాయామం, యోగా అవసరమని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు స్పర్జన్ రాజ్, శ్రీనివాస్, శ్రీధర్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు శోభన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా కేంద్రాలుగా అంగన్‌వాడీలు
వీసీలో రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ


వాకాటి కరుణతో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ తదితరులు

జనగామ కల్చరల్, జూన్ 25: పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా అంగన్‌వా డీలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధిపై రాష్ట్ర స్థాయి ఉన్నతాధికా రులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిం చారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలు, జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన చర్యలు, పిల్లల్లో పోషకాహార లోపం నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలను ఆమె పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కరుణ మాట్లాడుతూ గత 5 నుంచి 6 ఏళ్లుగా పిల్లల సంక్షేమం కోసం కృషి చేసిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థల సహకారంతో అంగన్వాడీ సెంటర్ల అభివృద్ధికి కార్యాచరణ, పిల్లలకు నేర్పాల్సిన పాఠ్యాంశాలు, పిల్లల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల ప్రణాళికను రూపొందించామన్నారు. జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని చిన్న వయసులో పిల్లలకు నేర్పాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, అంశాలు, నైపుణ్యాలతో కోర్సు సిద్ధం చేశామని, అంగన్వాడీ సెంటర్లలో పిల్లలకు నేర్పించాల్సిన అంశలను వివరిస్తూ అంగన్‌వాడీ టీచర్లకు ప్రత్యేక బుక్‌లెట్ రూపొందించామని, జూలై మొదటి వారం నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ పూర్తి చేయాలని కలెక్టర్లకు ఆమె సూచించారు. ప్రతి అంగన్వాడీ సెంటర్‌లో ప్లేమ్యాట్ ఏర్పాటు చేయాలని, దీనిని రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని, ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో తాగునీరు, అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ మరమ్మతు, మొదలగు పనులు పూర్తి చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో మంజూరైన సివిల్ పనులు, పెండింగ్ పనులు, ప్రతీ అంగన్వాడీ కేంద్రంలో తాగునీరు, అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ మరమ్మత్తు తదితర మౌలిక వసతుల కల్పనపై పూర్తి నివేదికను రెండు రోజుల్లో సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. సమావేశంలో డీడబ్ల్యూఓ జయంతి, సీడీపీవోలు, అధికారులు పాల్గొన్నారు.

విదేశాల్లో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ కల్చరల్, జూన్ 25: జపాన్ లాంటి విదేశాల్లో హాస్పిటాలిటీ రంగంలో సేవలందించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి సీహెచ్.ఉమారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జపాన్‌లోని హాస్పిటాలిటీ రంగంలో నైపుణ్యం కలిగిన నిపుణుల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు ప్రతిస్పందనగా 1 నుంచి 1.5 లక్షల జీతం ప్యాకేజీతో ఉన్న ఆకర్షణీయమైన ఉద్యోగాలకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా హోటల్ మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా లేదా డిగ్రీని కలిగి ఉండాలని, హోటల్ పరిశ్రమలో అనుభవం కలిగి ఉండాలని 22 నుంచి 27 సంవత్సరాల వయస్సులో ఉండాలని కోరారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు టామ్‌కామ్ వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో ఈ నెల 26 నుంచి 30 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 81252 51408 నంబరులో సంప్రదించాలని సూచించారు.

సివిల్స్ ఉచిత శిక్షణకు..

జనగామ కల్చరల్, జూన్ 25: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చేపట్టే సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలకు హైదరాబాద్‌లో ఇచ్చే ఉచిత శిక్షణలో ప్రవేశానికి నిర్వహించే ఆప్టిట్యూడ్ టెస్ట్ 2024-2025 కు అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్సీడబ్ల్యూడీవో కె.దయానందరాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయంలో డిగ్రీ ఉత్తీర్ణులైనవారు అర్హులని, అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ3 లక్షలకు మించరాదని పేర్కొన్నారు. టీజీ స్టడీ సర్కిల్ వెబ్‌సైట్‌లో జూలై 10 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులకు జూలై 21న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారన్నారు. మెరిట్ ప్రాతిపదికన ఎంపికైన వారికి హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలకు 10 నెలల పాటు ఉచిత శిక్షణతో పాటు ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తారని పేర్కొన్నారు.

అక్రమ నిర్మాణాలు చేసిన వారికి నోటీసులు
వక్ఫ్‌బోర్డు రాష్ట్ర సర్వేయర్ సుజిత్ ఆలీఖాన్


వక్ఫ్‌బోర్డు భూమిని సర్వే చేస్తున్న అధికారులు

స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 25: డివిజన్ కేంద్రంలోని సర్వే నెంబరు 674లోని వక్ఫ్‌బోర్డు భూమిలో అక్రమ నిర్మాణాలు చేసిన వారికి సంబంధిత అధికారుల నుంచి నోటీసులు పంపించడం జరుగుతుందని వక్ఫ్‌బోర్డు రాష్ట్ర సర్వేయర్ సుజిత్ అలీ ఖాన్, వక్ఫ్‌బోర్డు మూడు జిల్లాల ఇన్‌స్పెక్టర్ ఎమ్డీ రియాజ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశాల మేరకు మంగళవారం డివిజన్ కేంద్రంలోని వక్ఫ్‌బోర్డు భూమిలో రెవెన్యూ, వక్ఫ్‌బోర్డు అధికారుల సమక్షంలో సర్వే చేబట్టారు. సర్వేలో భాగంగా సర్వే నెంబర్ 674లోని 5.04 ఎకరాల భూమికి హద్దులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ డివిజన్ కేంద్రంలోని ఎంతో విలువైన భూమిని గత కొన్ని ఏళ్లుగా కొందరు అక్రమాలకు పాల్పడుతూ భూమిని అన్యాక్రాంతం చేశారన్నారు సుమారు ఎకరం భూమిమేర అన్యాక్రాంతం అయ్యిందన్నారు. ఇటీవల డివిజన్ కేంద్రానికి చెందిన ముస్లింలు జనగామ జిల్లా కలెక్టర్‌కు వక్ఫ్‌బోర్డు భూమిని కాపాడాలని కోరుతూ వినతి పత్రం అందించారని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ క్రమంలో 15 నుంచి 20గృహాలు వక్ఫ్‌బోర్డు భూమిలో అక్రమంగా నిర్మించినట్లు గుర్తించామని తెలిపారు. అక్రమంగా గృహాలు నిర్మించుకున్న వారికి నోటీసులు పంపించి వాటిని తొలగించే చర్యలు అధికారులు తీసుకుంటారని తెలిపారు. త్వరలోనే పూర్తిస్థాయిలో భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో రెవెన్యూ డిప్యూటీ ఎన్స్‌పెక్టర్ రాజు, మండల సర్వేయర్ నరేష్, సీపీఎం మండల నాయకుడు తోట రమేష్, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు మీర్జా రహీమ్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రజలు కాంగ్రెస్ పాలనను కోరుకోవడం లేదు
బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న కిషోర్ రెడ్డి

జనగామ రూరల్, జూన్ 25: దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీని కోరుకోవడం లేదని బీజేపీ రాష్ట్ర అధికారి ప్రతినిధి పోరెడ్డి కిషోర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమర్జెన్సీ ప్రకటించి 50 ఏళ్ల పూర్తి అయిన సందర్భంగా మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలో జూబ్లీ పంక్షన్‌హాల్‌లో కొంతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి ఆధ్యక్షత వహించగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామిక దేశం, అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని నిర్మించుకున్నటువంటి దేశంలో కాంగ్రెస్ పార్టీ 49 ఏళ్ల క్రితం జూన్ 25న ఎమర్జెన్సీ ప్రకటించి చీకటి అధ్యయాన్ని లిఖించిందన్నారు. ఈ దేశ ప్రజలు మూడోసారి ఆధికారి కట్టబెట్టిన పీఎం మోదీని పార్లమెంట్‌లో రాజ్యాంగ పతులను చేతిలో పట్టుకుని వెక్కిరిస్తూ హేళన చేస్తున్న చర్యలను దేశ ప్రజలందరు చూస్తు న్నారన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు మూడోవ సారి ఓడించిన మేలు కోవడం లేదన్నారు. నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డి, ఉడుగుల రమేష్, శివరాజ్ యాదవ్,పిట్టల సత్యం తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

జఫర్‌గడ్, జూన్ 25 : మండలంలోని తిమ్మంపేటలో ఇటీవల మృతి చెందిన కుంభోజు ఉపేంద్ర కుటుంబాన్ని స్థానిక మాజీ సర్పంచ్ మంద మల్లేష్, కాంగ్రెస్ నాయకులు మంగళవారం పరామర్శించారు. ఆ కుటుంబానికి మల్లేశ్ రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ పరామర్శలో పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ కుంభోజు శ్రీనివాస్, నరహరి, యాకయ్య, రాజమౌళి పాల్గొన్నారు.

రైతునేస్తంపై అభిప్రాయ సేకరణ

కొడకండ్ల, జూన్ 25 : మండలకేంద్రంలోని రైతు వేదికలో మండల రైతులతో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతునేస్తంపై ఎన్ని ఎకరాల వరకు అమలుచేయాలో తెలపాలని రైతుల నుండి అభిప్రాయ సేకరణ చేశారు. వీడియో కాన్ఫిరెన్సు ద్వారా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల అభిప్రాయాలను కేబినెట్ మీటింగ్‌లో చర్చిస్తామన్నారు. ఏడీఏ పరుశురాం, ఏవో విజయ్, ఏఈవోలు నవ్య తదితరులు పాల్గొన్నారు.

వారంలోపు ధరణి దరఖాస్తుల పరిశీలన పూర్తిచేయాలి
అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్


తహసీల్దార్ కార్యాలయంలో ధరణి దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్

రఘునాథపల్లి, జూన్ 25:ధరణి పోర్టల్‌లో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రైతులు చేసుకున్న దరఖాస్తులను వారం రోజులలోపు పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. రఘునాథపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన మంగళవారం సందర్శించి పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ మాట్లాడుతూ వారంలోపు పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిశీలనను పూర్తి చేసి రైతుల సమస్యలను పరిష్కరిం చాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. నిర్లక్ష్యం వహించొద్దన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పురం యగేందర్, డిప్యూటీ తహసీల్దార్ గంగామణి, ఎంఆర్ఐ బాలరాం, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దొడ్డికొమురయ్య విగ్రహావిష్కరణ కరపత్రం ఆవిష్కరణ

లింగాలఘణపురం, జూన్25: జనగామ జిల్లా కేంద్రంలో జూలై4న తెలంగాణ సాయుధరైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహం ఆవిష్కరించనున్న నేపథ్యంలో మంగళవారం లింగాలఘణపురం మండల కేంద్రంలో కురుమసంఘం ఆధ్వర్యంలో ఆహ్వాన కరపత్రాన్ని ఆవిష్కరించారు. కురుమ సంఘం జనగామ అధ్యక్షుడు బాల్దె మల్లేశం, లింగాలఘణపురం అధ్యక్షుడు బండ చంద్రమౌళి, కేమిడి ఉపేందర్, కర్రె కృష్ణ, లింగాలఘణపురం ఎంపీటీసీ కేమిడి భిక్షపతి పాల్గొన్నారు.

'చలో వరంగల్' ను జయప్రదం చేయాలి


అభివాదం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

జనగామ కల్చరల్, జూన్ 25: ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా జూలై 7న నిర్వహించ తలపెట్టిన చలో వరంగల్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ కోరారు. జనగామ మండలం పెంబర్తిలో మంగళవారం ఎంఎస్పీ జిల్లా నాయకులు నీర్మాల భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ జూలై 7న చేపట్టే మాదిగల ఆత్మగౌరవ కవాతుకు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 3 దశాబ్దాలు కావస్తున్న సందర్భంగా వరంగల్ కేంద్రంగా జూలై 7న కవాతు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం పెంబర్తి గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.

పెంబర్తి గ్రామ కమిటీ ఎన్నిక..

అధ్యక్షులుగా శాగ పృథ్వి, అధికార ప్రతినిధిగా కంతిరి పవన్, ఉపాధ్యక్షులుగా నీర్మాల వెంకటేష్, చీటకోరు విశాల్, ప్రధాన కార్యదర్శిగా సంకటి శ్రీధర్, కార్యదర్శులుగా కొమ్ము రవి, గ్యాదరి చంద్రమౌళి, కేశపురం హరిబాబు, బొట్ల కరుణాకర్, కోశాధికారిగా ఆత్మకూరి భానుచందర్, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా నీర్మాల వినయ్ ఎన్నికయ్యారు. కాగా ఎంఎస్ఎఫ్ గ్రామకమిటీ అధ్యక్షులుగా కానుగుంట్ల కార్తీక్, అధికార ప్రతినిధిగా సంకటి కళ్యాణ్, ప్రధాన కార్యదర్శిగా కంతిరి అనిల్, ఉపాధ్యక్షులుగా నీర్మాల సాయికుమార్, మాదిగ యువసేన కమిటీ అధ్యక్షులుగా కంతిరి రాజు, అధికార ప్రతినిధిగా కేశపురం శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా సంకటి పరశురాములు, ప్రధాన కార్యదర్శిగా కంతిరి భాస్కర్ ఎన్నికయ్యారు.

రికార్డులను సరిగ్గా నిర్వహించాలి : డీఆర్డీవో


రికార్డులను తనిఖీ చేస్తున్న డీఆర్‌డీవో మొగిలప్ప

కొడకండ్ల, జూన్ 25 : రికార్డులను సరిగ్గా నిర్వహించాలని డీఆర్‌డీవో మొగిలప్ప ఈజీఎస్ సిబ్బందిని హెచ్చరించారు. మండలకేంద్రంలోని ఈజీఎ స్ కార్యాలయాన్ని బుధవారం జనగామ జిల్లా డీఆర్‌డీవో మొగిలప్ప ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో జరుగుతున్న ఉపాధిహామీ రికార్డులను తనిఖీ చేశారు. ఆయన సిబ్బందితో మాట్లాడు తూ పనుల వారీగా రికార్డులను నిర్వహించాలని తెలిపారు. ఏపీవో ఎన్ .కుమారస్వామి, హెచ్‌ఆర్ మేనేజర్ సునీల్, టీఏ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

డీ.వీ.ఆర్ శర్మకు ఉప ప్రధాన అర్చకుడిగా పదోన్నతి


పదోన్నతి పత్రం అందుకుంటున్న డీవీఆర్ శర్మ

పాలకుర్తి, జూన్ 25 :శ్రీ సోమేశ్వరలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ముఖ్య అర్చకుడుగా విధులు నిర్వహిస్తున్న డీ.వీ..ఆర్ శర్మకు ఉప ప్రధాన అర్చకుడుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వలు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు ప్రతులను ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న డీ.వీ.ఆర్ శర్మకు అందచేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఆల యంలో పని చేస్తున్న వివిధ విభా గాల ఉద్యోగులు విధులు నిర్వహి ంచడంలో నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. నిజాయితీగా పని చేస్తే ఎవరికైనా గుర్తింపు తప్పక లభిస్తుందని ఆమె అన్నారు.

వర్గీకరణ ద్వారానే ఎస్సీల సంక్షేమం

జఫర్‌గడ్, జూన్ 25 : ఎస్సీల రిజర్వేషన్ వర్గీకరణ ద్వారానే సంక్షేమం సాధ్యమని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి నలిమేలు నాగరాజు అన్నారు. మంళవారం జఫర్‌గడ్ శివారు వడ్డెగూడెంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ప్రతినిధుల సమావేశం జరిగింది. సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని జూలై 7న వరంగల్‌లో భారీ ఎత్తున సభను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు ప్రతి గ్రామం నుంచి మాదిగలు, ఉపకులాలు, అనుబంధ సంఘాల కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు రడపాక ఆదాం, బొజ్జు సోమయ్య, మారెపల్లి బాబు, గుర్రం నవీన్, బండ్ల సుదర్శన్, నలిమెల ప్రసాద్, బండ్ల ధర్మయ్య, తాటికాయల కొమురయ్య, యాకయ్య, పెంటయ్య, బాబు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు జడ్పీటీసీ పరామర్శ


వడ్డిచర్లలో అనారోగ్యంతో బాధపడుతున్న యాకూబ్‌ను పరామర్శిస్తున్న జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి

లింగాలఘణపురం, జూన్25: మండలంలోని వడ్డిచర్ల, చీటూరు గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురి బాధితులతో పాటుగా ఇటీవల మృతిచెందిన పలువురి కుటుంబ సభ్యులను మంగళవారం లింగాలఘణపురం జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి పరామర్శించారు. వడ్డిచర్లలోని ఎండి యాకూబ్, ఎండి రిజ్వానా, గండి నిఖిత అనారోగ్యంతో బాధపడుతుండగా వారి కుటుంబాలను పరామర్శించారు. అదే గ్రామంలో ఇటీవల మృతిచెందిన జోగు ఎల్లమ్మ, ఎండి సఫియా, చీటూరుకు చెందిన నేముల ఐలయ్య, కాసోజు సతీష్, పసుల వెంకటమ్మలు మృతి చెందగా వారి కుటుంబాలను సైతం జడ్పీటీసీ పరామర్శించి ఎనిమిది కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. 5వేల చొప్పున మొత్తం 40వేల ఆర్థిక సాయం అందజేశారు. జడ్పీటీసీ వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొల్లూరు శివకుమార్, కీసర దిలీప్‌రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐ కళాశాలపై చర్య తీసుకోవాలి

జనగామ కల్చరల్, జూన్ 25: జనగామ పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న ఓ ఐటీఐ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ మాట్లాడుతూ ఓ ఐటీఐ కళాశాల యాజమాన్యం డీజీటీ, ఎన్‌సీవీటీ నిబంధనలకు విరుద్ధంగా రేకుల షెడ్డులో ల్యాబ్‌లు, సరైన అధ్యాపకులు, ల్యాబ్ టెక్నీషియన్లు లేకుండా తరగతులు నడుపుతూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ నాయకులు అర్య, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

డీసీపీని కలిసిన
సేవాలాల్ నాయకులు

జనగామ రూరల్, జూన్ 25: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జనగామ వెస్ట్‌జోన్ డీసీపీగా రాజమహేంద్ర నాయక్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం సేవలాల్ సేన జిల్లా కమిటీ నాయకులు డీసీపీని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, బంజారుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహరాజ్ చిత్రపటాన్ని బహూకరించారు. డీసీపీని కలిసిన వారిలో ధరావత్ శంకర్, బానోత్ మహేందర్, కుర్ర రంగయ్య, మోహన్, ఆశోక్, అలపతి, విజయ్ కుమార్, భీమ్‌సింగ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

డీసీపీని కలిసిన బీజేపీ నాయకులు

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి వాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్ది శశిధర్ గుప్తా, పెద్దోజు జగదీష్, సాయి, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీలను కలిసిన పరశురామ్

జనగామ కల్చరల్, జూన్ 25: ఇటీవల కొత్తగా ఎంపీలుగా ఎన్నికైన వారిని కరెన్సీ పై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరశురామ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నాగర్ కర్నూలు పార్లమెంటు నియోజకవర్గం నుంచి నూతన ప్రమాణస్వీకారం చేసిన ఢిల్లీ వ్యవహారాల ఇన్‌చార్జి మల్లు రవి, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ను ఢిల్లీ లోని తెలంగాణ భవన్‌లో కలుసుకొని ఘనంగా సన్మానించారు

వాహనం దొంగిలించిన వ్యక్తి అరెస్టు

జనగామ కల్చరల్, జూన్ 25: ఇటీవల వాహనం దొంగిలించిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 23న రాత్రి లింగాలఘణపురం మండలం కళ్లెం గ్రామానికి చెందిన కొత్తపేట వెంకటేశం హైదరాబాద్ నుంచి వచ్చిన తన తూఫాన్ వాహనాన్ని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న అడ్డాలో పార్క్ చేయగా గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని పిర్యాదు చేయగా పోలీసులు రిజిస్టర్ చేసుకున్నారు. కాగా మంగళవారం పెంబర్తి వై జంక్షన్ వద్ద వాహ నాలను తనిఖీ చేస్తుండగా దొంగతనానికి గురైన వాహనంలో హైద్రాబాద్ గండి మైసమ్మ ప్రాంతానికి చెందిన పెద్దాపురం సుధాకర్ అనే నేరస్తుడు పోలీసులను చూసి పారిపోతుండగా పోలీసులు వెంటాడి పట్టుకున్నారు. అనంతరం నిందితున్ని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల అడ్డగింత

చిలుపూర్, జూన్ 25 : మండలంలోని కృష్ణాజీగూడెంలో చేపడుతున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు (సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్)మంగళవారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కోరిపెల్లి రాజహంస, నాయకులు సాదం రాజేందర్, సాదం భీమన్న మాట్లాడుతూ 2009లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం, మాజీ మంత్రి డాక్టర్ గుండె విజయరామారావు నేతృత్వంలో హెల్త్ సెంటర్‌తో పాటు, మహిళా సంఘం భవనాల కోసం 80 గజాల చొప్పున ఇందిరమ్మ కాలనీలో మొత్తం 8 ప్లాట్లను కేటాయించిందని గుర్తు చేశారు. కొంతమంది నాయకులు దురుద్ధేశ్యపూర్వకంగా మహిళా సంఘం భవనానికి కేటాయించిన స్థలంలోనే నిర్మాణాలకు ఉపక్రమించడం బాధాకరమన్నారు. సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీవోఏ వడ్లకొండ రజిత, సాదం శైలజ, శ్రావణి, వడ్లకొండ రాణి, మాధవి, జక్కుల పద్మ, ఉపేంద్ర, సరిత, సాదం మచ్చ మల్లేష్, విష్ణు, మల్లం రమేష్, రాములు, రాజ్‌కుమార్, ఉడుత చేరాలు, కోతి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ధరణి పోర్టల్‌తో రైతులకు ఇబ్బందులు
రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య


సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య

జఫర్‌గడ్, జూన్ 25 : ధరణి పోర్టల్ ద్వారా రైతులు రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రైతు సంఘం ప్రతినిధుల సమావేశం కాట భిక్షపతి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సోమయ్య మాట్లాడుతూ జిల్లాలోని అనేక చోట్ల రైతులు సాగు చేసుకుంటున్న పట్టా భూములను ఇతరుల పేర పట్టాలు చేశారని, కుటుంబ వారసత్వ భూములను సైతం సంబంధిత యజమానికి తెలియకుండానే అక్రమంగా పట్టా మార్పిడులు చేస్తున్నారని ఆరోపించారు. దీంతో రైతు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇటీవల జిల్లా కలెక్టరేట్‌లో భూ సమస్యపై ఓ రైతు ఆత్మహత్యకు యత్నించిన ఘటనపై జిల్లా కలెక్టర్ సత్వరమే స్పందించి బాధిత రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల భూ సమస్యలను ప్రభుత్వం, అధికార యంత్రాంగం పరిష్కరించని ఎడల రైతులను సమీకరించి ఆందోళన చేపడతామని సోమయ్య హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య, ప్రతినిధులు వడ్లకొండ సుధాకర్, శంషోద్దిన్, నారాయణ పాల్గొన్నారు.



WANTED TEACHER
★ Wanted Teachers : To Teach 2nd to 5th Maths, 8th to 10th Physical Science & IIT, Fluence in English, Contact : New Koutilyas SA High School, Kareemabad, WGL, Cell No. 9393949848
AJW-188163

అర్జంటుగా కావలెను
★ ప్రముఖ సంస్థ యందు పని చేయుటకు అనుభవజ్ఞులైన Marketing Executives మరియు Electricians వెంటనే కావలెను. సం.ప్ర.॥ 9392290593
AJW-5970

కావలెను
★ తిరుమల సర్వీస్ సెంటర్ చింతగట్టు HP పెట్రోల్ బంకు నందు పనిచేయుటకు Male / Female కావలెను. సంప్ర॥ 8897532699, 8801356203
AJW-188149

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను
★ WGL, HNK నందు గల Show rooms మరియు Schools నందు సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను. జీతం : 10,000/- నుండి 12,000/- + ESI, EPF సం.ప్ర॥ 8978459111, 6309922608
AJW-0402

TO-LET
★ లేబర్ కాలనీ, నర్సంపేట్ మెయిన్ రోడ్ నందు First Floor & Second Floor (Each Floor 800 Sq.Ft) Commercial కు రెంట్‌కు ఇవ్వబడును. Lift సౌకర్యం కలదు. (ఆఫీసులకు, రెస్టారెంట్లకు అనుకూలం). Cont : 7013569048
AJW-188143

LEASE / RENT
★ జూలైవాడలో 1st Floor 2400 sft (5 Rooms + 3 Halls) కిరాయికి ఇవ్వబడును. Suitable for Offices or Hostel, Etc., Cont : 9959726765
AJW-188138

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ : నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు. Cont : 9849145043, 9866584455.
AJW-188140

PLOTS FOR SALE
★ హన్మకొండ వడ్డెపల్లిలోని SBH కాలనీ 2nd Right Line లో 300 చ.గ. (45x60) South Facing ప్లాట్ అమ్మబడును. Cont : 7981321905, 9440687459
AJW-188146

PLOTS FOR SALE
★ Kuda Layout Plots for Sale & Independent Houses for Sale. Near KITS College, Erragattu Gutta, Ambala Road. Contact : Srikanth. Cell : 7013397258, 8328168015
AJW-188247

PLOTS FOR SALE
★ Kuda Layout Plots for Sale & Independent Houses for sale. Near Gorrekunta, Pothurajpally, Warangal. Cont : Srikanth. Cell : 7013397258, 8328168015
AJW-188248

PLOT FOR SALE
★ HNK, SBH కాలనీలో 200 చదరపు గజముల ఓపెన్ ప్లాట్ (N/F) అమ్మకానికి కలదు. సంప్రదించవలసిన ఫోన్ నెం : 9849756754
AJW-188250

PLOT FOR SALE
★ ములుగు రోడ్డు, ఆరేపల్లి NSR & ప్రతిమ హాస్పిటల్‌కు అతి సమీపంలో కమర్షియల్ ప్లాట్లు మరియు వ్యవసాయ భూములు అమ్మబడును/ కొనబడును. సం॥ప్ర॥ 9281131001
AJW-3907

PLOT FOR SALE
★ KMM Bypass Rd., Near RTA & SRO Wgl 325 Sq.Yds at SR Township, KUDA Layout 40" Rds. Plot No.102, Via:- Birla Open Minds A/c School & Beside Ganapathi Eng. College. Ph : 8500481590
AJW-188167

HOUSE FOR SALE
★ హన్మకొండ, భీమారం, సంగమిత్ర కాలనీలో 2 ఇండ్లు 2BHK గలవి. 1 ఇల్లు 200 చ॥గ॥ East Facing మరియు 1 ఇల్లు 200 చ॥గ॥ West Facing గల ఇండ్లు అమ్మబడును. సం.ప్ర. 7981321905, 9440687459
AJW-188147

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటీ

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-
గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013 8978510273
వరంగల్ 9985406150 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232